క్లుప్తంగా

గో సంరక్షణ ట్రస్ట్‌కు విరాళం

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళాన్ని తెలంగాణలోని వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన ఆద్యరెడ్డి రూ.లక్ష విరాళంను ఆలయ అధికారులకు అందించారు. సాయంత్రం దాత కుటుంబ సభ్యులు ఆలయానికి విచ్చేయగా, అధికారులు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాబు తదితరులు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో ఉరుసు



పీర్లను ఊరేగిస్తున్న ముస్లింలు

యాదమరి: మండల కేంద్రంలోని ముస్లింవాడలో ఉరుసు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం పకిటికీ ముస్లిం వాడలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మల్లెపూలతో అలంకరించిన పీర్లను పుర వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఉరుసు నిర్వాహకులు అన్వర్ బాషా, పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ వందశాతం పూర్తి



వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైద్యులు

యాదమరి: వందశాతం వ్యాక్సినేషన్‌ను పూర్తి చేయాలని వైద్య సిబ్బందికి సంతగేటు వైద్యాధికారి సురేఖ కోరారు. వైద్య సిబ్బంది గురువారం మండల పరిధిలో మిషన్ ఇంద్రధనుస్సు సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పీసీ కండ్రిగ గ్రామంలో డాక్టర్ సురేఖ ఈ సర్వేను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందశాతం వ్యాక్సినేషన్‌తో మిషన్ ఇంద్రధనస్సు ప్రత్యేక డ్రైవ్‌ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు, చిన్నారులకు వందశాతం వ్యాక్సినేషన్ వేయాలని సూచించారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల వయసున్న ప్రతి చిన్నారికి వ్యాక్సినేషన్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల పరిశీలన



పనుల పరిశీలనలో అధికారులు

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలం పచ్చనపల్లి, గువ్వకల్లు పంచాయతీల్లో నిర్మించిన ఆర్‌డబ్ల్యూఎస్ పనులపై గురువారం ఆర్‌డబ్ల్యూఎస్ క్వాలిటీ సెల్ అధికారులు ఆ పనుల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. కొలతలు తీసి చూశారు. ఆ వివరాలను పక్కాగా రికార్డు చేసి ఉన్నతాధికారుల వద్దకు నివేదికలు పంపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ క్వాలిటీ సెల్ డీఈఈ నరేంద్రకుమార్, క్వాలిటీ సెల్ ఏఈఈ లక్ష్మీ సుధా, ఏఈ పవన్, సిబ్బంది శరత్ తదితరులు ఉన్నారు.

రెగ్యులర్ చేయాలి

చిత్తూరు కార్పొరేషన్ : కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ ట్రాన్స్‌కో అర్బన్, రూరల్ కార్యాలయాల వద్ద గురువారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఈఈలు హరి, పద్మనాభం మాట్లాడుతూ ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి న్యాయం చేయాలన్నారు. డీఈలు శేషాద్రి, జ్ఞానేశ్వర్, ఏఈలు బాలచంద్ర, రాజేంద్ర బాబు, బాషా తదితరులు పాల్గొన్నారు.

5864 మందికి పీఎం కిసాన్

గుడిపాల: మండలంలో 5864 మంది రైతులకు పీఎం కిసాన్ నిధులు రానున్నట్లు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గుడిపాల రైతుభరోసా కేంద్రంలో గురువారం రైతులతో ఆయన పీఎం కిసాన్ నిధులకు సంబంధించి ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ ద్వారా నిధులను విడుదల చేయడాన్ని వీక్షించారు.

కామాఖ్య అమ్మవారి సేవలో..

చిత్తూరు కార్పొరేషన్ : అస్సాం రాష్ట్రం గౌహతి నగరంలోని శక్తి పీఠం కామాఖ్య దేవి అమ్మవారిని గురువారం జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సతీమణి భాగ్యమ్మ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





నాటి కొళాయి



నేటి పాఠశాల కొళాయిలు



నాటి మరుగుదొడ్లు



నేటి మరుగుదొడ్లు

మా బడి.. అమ్మ ఒడి!

నాడు: ప్రభుత్వ బడులంటే చిన్నచూపు ఉండేది. అక్కడ మరుగుదొడ్లు ఉండవు.. తరగతి గదిలో వసతులుండవు. సరిపడా ఉపాధ్యాయులు ఉండరు.. ఒక వేళ ఉన్నా సరిగ్గా చెప్పరు.. వేళకు విధులకు రారు.. వారికి బాధ్యత ఉండదు...అసలు ప్రభుత్వ బడులకు పంపితే పిల్లలు బాగుపడరనే భావన చాలా సంవత్సరాల పాటు ప్రజల్లో ఉండేది. దీంతో కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. వేల నుంచి లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేసి, విద్యను వ్యాపారంగా మార్చేశారు.

నేడు : రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రభుత్వ బడుల రూపు రేఖలు మారిపోయాయి. నాడు–నేడు పేరుతో పాఠశాలలను ఆధునీకరించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వందల కోట్ల రూపాయలు వెచ్చించారు. ఫలితంగా కార్పొరేట్‌ను తలదన్నే రీతిలో ప్రభుత్వ బడులు సుందరంగా తయారయ్యాయి. పాఠశాలల్లో అన్ని రకాల వసతులు సమకూర్చారు. అమ్మ ఒడి లాంటి సరికొత్త పథకాలు అమలు చేయడంతో ప్రభుత్వ బడుల్లో చేరే పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది.

- నాడు–నేడుతో రూపు మారిన పాఠశాలలు
- ఆహ్లాదకరంగా తరగతి గదులు
- కార్పొరేట్ స్థాయిలో వసతులు
- మోడల్ ప్రైమరీ స్కూల్‌గా పూతలపట్టు

పూతలపట్టు: మండలంలో ప్రస్తుతం ప్రభుత్వ బడులు రూపురేఖలు మారిపోయాయి. అన్ని తరగతి గదుల్లో డ్యూయల్ డెస్కులు, గ్రీన్ చాక్‌బోర్డులు, ఆర్వో ప్లాంటు, కిచెన్ షెడ్ నిర్మాణం, ల్యాబ్, వాల్ ఆర్ట్స్, మరుగుదొడ్లు, నీటి ట్యాంకులు వంటివి అందుబాటులోకి వచ్చాయి. బాలురు, బాలికలకు వేర్వేరు మరుగుదొడ్లు నిర్మించారు. ఇంగ్లీషు మీడియం అమలు చేశారు. ఫలితంగా ఇటీవల విడుదలైన పది ఫలితాలలో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ప్రభుత్వ సంస్థలో తమ పిల్లలను చేర్పించడానికి ఆసక్తి చూపుతున్నారు.

ఉచిత ప్రోత్సాహకాలు

నేడు పాఠశాల ప్రారంభం రోజే పిల్లలకు జగనన్న కానుక ద్వారా విద్యార్థులకు బూట్‌లు, బెల్టులు, షూలు, రెండు జతల యూనిఫాం దుస్తులు, పాఠ్య పుస్తకాలు, టై, స్కూల్ బ్యాగులో పెట్టి అందిస్తున్నారు. ఈ ఏడాది పూతలపట్టు మండలంలో 3432 మంది విద్యార్థులకు ఈ కానుకలను ప్రభుత్వం అందజేసింది.

మండలంలో 35 భవనాల ఆధునీకరణ



పూతలపట్టు పాఠశాల



ఆధునీకరణ హంగులతో తరగతి గది

మండలంలో రెండు విడతల్లో మొత్తం 35 ప్రభుత్వ పాఠశాల భవనాలను ఆధునీకరించారు. మొదటి విడతలో 6 ఉన్నత, 6 ప్రాథమిక పాఠశాలలతోపాటు ఒక జూనియర్ కళాశాల, 5 అంగన్ వాడీకేంద్రాలు, 1 గురుకుల పాఠశాలను రూ.10 కోట్లకు పైగా నిధులు వెచ్చించి, అధునీకరించారు. ప్రస్తుతం గురుకుల పాఠశాల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

విద్యార్థులకు 577 ట్యాబ్‌లు

8 వతరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబ్‌లను ఉచితంగా అందించింది. ఒక్కొక్క ట్యాబ్‌కు రూ.16,500 ప్రభుత్వం ఖర్చుపెట్టింది. ట్యాబ్‌ల ద్వారా పాఠాలు చెప్పేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చింది. ఒక్కో విద్యార్థికి ఏడాదికి ప్రభుత్వం 15,500 రూపాయలు సగటున ఖర్చుపెడుతోంది. పూతలపట్టు మండలంలో ఈ ఏడాది మొత్తం 577 మందికి ట్యాబ్‌లను ప్రభుత్వం అందజేసింది.

ఇంతకంటే ఏం కావాలి!



మా బాబు బావేష్ పూతలపట్టు ప్రాథమిక పాఠశాలలో 2 వతరగతి చదువుతున్నాడు. నాడు–నేడు ద్వారా పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. జగనన్న గోరుముద్ద ద్వారా పిల్లలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. యూనిఫారం, షూలు, పుస్తకాలు కూడా అందజేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాల చదువుకు ఇంతకంటే ఏం కావాలి!

– నీరజ, విద్యార్థి తల్లి, పూతలపట్టు.

ట్యాబ్‌ల ద్వారా పాఠాలు



ప్రస్తుతం నేను పోలవరం హై స్కూల్‌లో 8 వతరగతి చదువుతున్నాను. నాకు ప్రభుత్వం ట్యాబ్ ఉచితంగా అందజేసింది. బైజూస్ కంటెంట్‌ను బోధిస్తున్నారు. ట్యాబ్‌ల ద్వారా నేర్చుకోవడం కొత్తగా ఉంది. సులభంగా అర్థమవుతోంది. ఉపాధ్యాయులు చక్కగా పాఠాలు చెబుతున్నారు. అమ్మఒడి నగదు నాలుగు సార్లు అమ్మ ఖాతాకు జమ చేశారు.

– మోహిత్ జ్ఞాన, 8వ తరగతి, నడింపల్లి, పూతలపట్టు.

విద్యార్థులకు వరం



ప్రభుత్వం అందజేస్తున్న అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, గోరుముద్ద, జగన్నన విద్యా కానుక, ట్యాబ్‌లు వంటివి విద్యార్థులకు వరంగా మారాయి. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాల భవనాలను ఆధునీకరించింది. కార్పొరేట్ స్థాయిలో బడుల రూపురేఖలు మారిపోయాయి. మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెరిగాయి.

– కృష్ణారెడ్డి, ఎంఈవో, పూతలపట్టు

నేడు 'మట్టివాసన' ఆవిష్కరణ

చిత్తూరు రూరల్: నగరంలోని విజయం కళాశాలలో శనివారం రఘుపతి రామస్వామి రచించిన మట్టి వాసన కథల సంపుటి పుస్తకావిష్కరణ చేయనున్నట్లు బౌద్ధ దమ్మ సభ్యులు సహదేవనాయుడు తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించే ఆవిష్కరణ సభకు రచయితలు, కవులు పాల్గొనాలని కోరారు.

21న ఎన్‌జీఓల సమావేశం

బంగారుపాళెం: ఏపీఎన్‌జీఓ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని విజయవాడలో ఆగస్టు 21, 22 తేదీల్లో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రాఘవులు పిలుపునిచ్చారు. బంగారుపాళెం తాలూకా ఏపీఎన్‌జీఓల సర్వసభ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, కౌన్సిల్ సమావేశానికి సీఎం వైఎస్ జగన్ హాజరు కానున్నారని తెలిపారు. సమావేశంలో కార్యదర్శి రఘు, ఉపాధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

31న డివిజన్ డాక్ అదాలత్

చిత్తూరు కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ నెల 31న డివిజన్ డాక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్‌మాస్టర్ లక్ష్మన్న గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు పోస్టల్ శాఖకు సంబంధించిన ఫిర్యాదులను ఈ నెల 30లోపు తెలియజేయాలని కోరారు. ఈ ఫిర్యాదులను ఈ నెల 31న అదాలత్‌లో పరిశీలించిన తరువాత అర్జీదారులకు ఉత్తరం, మెయిల్‌లో సమాచారం పంపించనున్నట్లు చెప్పారు.

తప్పుల్లేకుండా ఓటర్ జాబితా

గుడిపాల: తప్పుల్లేకుండా ఓటర్ జాబితాను రూపొందించాలని తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితాపై మండలంలోని బసవాపల్లె, గుడిపాల, వసంతాపురంలో గురువారం బీఎల్‌ఓలు ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్ల జాబితాలతో ఆగస్టు 21 వరకు బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి సర్వే తప్పనిసరిగా చేయాలన్నారు. ఓటర్ల పేర్లు, ఆధార్ నంబర్లు, ఇంటిపేర్లు తదితర వివరాలు జాబితాలో సరిగ్గా ఉన్నాయా? లేదా అని సరిచూసుకోవాలన్నారు. సర్వే సమయంలో రాజకీయ పార్టీల ఏజెంట్లు కూడా ఉండి బీఎల్‌ఓలకు సహకరించాలన్నారు. మరణించిన వారి ఓట్లు, బోగస్ ఓట్లు తొలగించాలని చెప్పారు.

నేడు అమ్మవారికి పాలాభిషేకం

గుడిపాల: మండలంలోని చిత్తపార గ్రామంలో ఓం శక్తి, రాజరాజేశ్వరి అమ్మవార్లకు శుక్రవారం అంబలిపోసి, దూప దీప నైవేద్యం, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం108 పాలబిందెలను ఊరేగించి, అమ్మవార్లకు పాలాభిషేకం నిర్వహించనున్నట్లు చెప్పారు.

నిరాశ్రయులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు



అన్నదానం చేస్తున్న కమిషనర్ దంపతులు

చిత్తూరు అర్బన్: ఎలాంటి ఆదరణలేకుండా ఉన్న నిరాశ్రయులు సైతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకోవచ్చని చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ అన్నారు. తన కుమారుడి పుట్టిన రోజును పురస్కరించుకుని పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో కమిషనర్ దంపతులు అన్నదానం చేశారు. ఇక్కడున్న నిరాశ్రయులందరికీ బ్యాంకు ఖాతాలను తెరిపించి ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ అర్హత ఉన్న నిరాశ్రయులకు ఏయే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తాయో వాటిని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ వెంట మెప్మా అధికారి గోపి, నిరాశ్రయుల కేంద్ర నిర్వాహకులు జోసెఫ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

'రూరల్' పోస్టులు మంజూరు

చిత్తూరు కలెక్టరేట్ : నూతనంగా ఏర్పాటు కానున్న చిత్తూరు రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజలకు పాలనను చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చిత్తూరు రూరల్ మండలం ఏర్పాటు చేసింది. అందులో భాగంగా తహసీల్దార్ కార్యాలయానికి అవసరమైన 11 పోస్టులను మంజూరు చేసింది. ఉత్తర్వుల్లో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ సబార్డినేట్ ఇద్దరు, ఒక వాచ్‌మన్ పోస్టులను భర్తీ చేయాలని కలెక్టర్‌ను ఆదేశించింది.

మహిళా రైతులకు బహుమతులు



పాలకలరెడ్డివారిపల్లెలో పాలక్యాన్లు అందుకున్న పాడి మహిళా రైతులు

ఐరాల: శ్రీజ యాజమాన్య పాల ఉత్పత్తిదారుల సంస్థ సౌజన్యంతో గురువారం మహిళా పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. మండలంలోని పాలకలరెడ్డివారిపల్లెలో అధికంగా ఉత్పత్తి చేసిన మహిళా రైతులకు సంస్థ ఏరియా మేనేజర్ ప్రకాష్ ఒక్కొక్కరికి ఐదు లీటర్ల స్టీల్ పాల క్యాన్లను అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నిరోషా, మహిళా రైతులు పాల్గొన్నారు.

గుడిపాలలో పొలంబడి



అవగాహన కల్పిస్తున్న ఏవో మాధవి

గుడిపాల: రైతులు వేరుశనగ సాగులో యాజమాన్య పద్ధతులను పాటించాలని వ్యవసాయాధికారి మాధవి సూచించారు. మండల కేంద్రంలో గురువారం డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆమె మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమం 14 వారాల పాటు నిర్వహిస్తామన్నారు. పొలంబడి ద్వారా రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రాలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ యోగప్రియ, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ వైద్యసేవలు

గుడిపాల: ప్రతి ఇంటికీ వైద్యసేవలు అందజేస్తున్నట్లు బొమ్మసముద్రం ప్రాథమిక వైద్యాధికారి రష్మిత అన్నారు. గురువారం వెంగమాంబ పురం గ్రామంలో 104 వైద్యసేవలను గ్రామంలో అందజేశారు. 60 మంది రోగులకు బీపీ, షుగర్, గర్భిణులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మంచం పట్టిన రోగులకు ఇంటి వద్దకే వెళ్లి వైద్యసేవలు చేశారు. వైద్యసిబ్బంది శ్రీలత, కవిత, హైమావతి, కార్లినమ్మ, రీటా పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

- పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు
- కాణిపాకంలో గడప గడపకు మన ప్రభుత్వం



కాణిపాకంలో మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

ఐరాల: ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మండలంలోని కాణిపాకం, అరుణానగర్, వినాయకపురం, కాకర్లవారిపల్లెలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా 633 కుటుంబాలను ఆయన పలకరించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు విరబూశాయని చెప్పారు. జగనన్న సురక్ష ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఉన్న చోటే ఉచితంగా 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నామని తెలిపారు. కాణిపాకం పంచాయతీలో రూ.10 కోట్లతో అభివృద్ధి పనుల చేపట్టామన్నారు. కాణిపాకం పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

ఇంటి పట్టాలు ఇవ్వాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, తాగు నీటి బోరు వేయించాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, సీసీ రోడ్లు వేయాలని, పింఛన్లు మంజూరు చేయాలని, మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి, ఎంపీపీ మోహన్, సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ హారూన్, ఎంపీటీసీలు, పార్టీ నేతలు గణేష్ ప్రసాద్ రెడ్డి, రవీంద్రారెడ్డి, చిన్నారెడ్డి, సుధీర్, సౌందరరాజన్, ధనచంద్రారెడ్డి, సురేష్‌రెడ్డి, శేషాద్రి, లోకనాథ్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ సుశీలమ్మ, ఎంపీడీఓ నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు కాణిపాకంలో..

శుక్రవారం ఉదయం కాణిపాకం సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నాగరాజు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు ఆటల పోటీలు



పరుగుపందెంలో పాల్గొన్న ప్రత్యేక అవసరాల పిల్లలు

తవణంపల్లె: మానసిక ఆనందం కోసం ప్రత్యేక అవసరాల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించినట్లు సహిత విద్య ఉపాధ్యాయులు టి.దేవేంద్ర, ఢిల్లీ తెలిపారు. స్థానిక హైస్కూల్లోని భవిత కేంద్రంలో గురువారం ప్రత్యేక అవసరాల పిల్లలకు మండల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించారు. పరుగు పందెం, త్రోబాల్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన పిల్లలు ఈ నెల 31న చిత్తూరులో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగభూషణం, ప్రత్యేక అవసరాల పిల్లలు పాల్గొన్నారు.

చేనేత కళలకు ప్రభుత్వ ప్రోత్సాహం

చిత్తూరు రూరల్: దేశ సంస్కృతికి చిహ్నమైన చేనేత కళల ప్రోత్సాహానికి ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు చిత్తూరు ఆర్డీవో రేణుక అన్నారు. కళాభారతి హస్తకళల సంస్థ ఆధ్వర్యంలో చిత్తూరు నగరంలోని సీఎం కల్యాణ మండపంలో గురువారం చేనేత హస్తకళలను ఆమె ప్రారంభించారు. పలు ప్రాంతాలకు చెందిన చేనేత హస్త కళా ఉత్పత్తుల్ని ఒక్క చోట మేళాలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కళాకారులను ఆదరించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మేళాలో కలంకారీ, కొండపల్లి ఉత్పతులు ఉన్నాయని, ఆగస్టు 15 వరకు మేళా కొనసాగుతుందని నిర్వాహకులు సత్యనారాయణ తెలిపారు.

మహిళలకు అండగా జగనన్న ప్రభుత్వం

పూతలపట్టు: మహిళలకు అండగా జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తోందని మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోలవరం సచివాలయంలో గురువారం సున్నావడ్డీ అర్హుల జాబితాలో ఉన్న డ్వాక్రా మహిళలు జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజారత్నంరెడ్డి, సర్పంచ్ సురేంద్రనాయుడు, నిర్మలమ్మ, ఎంపీటీసీ కృష్ణమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

బంగారుపాళెం: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఎంపీపీ అమరావతి అన్నారు. మండలంలోని తిమ్మోజుపల్లె గ్రామ సచివాలయంలో గురువారం సర్పంచ్ రేఖ అధ్యక్షతన జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సచివాయం పరిధిలోని తిమ్మోజుపల్లె, బొమ్మాయిపల్లె, కరిడివారిపల్లె పంచాయతీల్లో 608 మందికి ఉచితంగా సర్టిఫికెట్లను అందజేశారు. తహసీల్దార్ బెన్నురాజ్, ఉపసర్పంచ్ భగత్‌రెడ్డి, ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డీ దుర్గాప్రసాద్, సచివాలయ కార్యదర్శి నూర్‌మహ్మద్ పాల్గొన్నారు.

శెట్టేరి సచివాలయంలో..

మండలంలోని శెట్టేరి గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి విజయ్‌మోహన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీటీ ఇబ్రహీం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని తగ్గువారిపల్లె, టేకుమంద సచివాలయాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.





బంగారుపాళెం: సర్టిఫికెట్ అందజేస్తున్న విజయ మోహన్, గుడిపాల: ధ్రువపత్రం అందజేస్తున్న అధికారులు

ప్రజలకు మేలైన సేవలు

చిత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మేలైన సేవలను అందిస్తోందని ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి అన్నారు. చిత్తూరు మండలం పెద్దిశెట్టిపల్లి సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు కుల, ఆదాయ సర్టిఫికెట్లను అందజేశారు.

గుడిపాల: అర్హులందరికీ నూరుశాతం సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ ప్రసాద్ రెడ్డి అన్నారు. గుడిపాల, పాపసముద్రం పంచాయతీల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. స్పెషలాఫీసర్ మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్, ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శిలంబరసన్, రవీంద్రారెడ్డి, చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.